
Birla White
SALT BLOCK
ANTI-EFFLORESCENCE PUTTY
ADITYA BIRLA
BUILDING SOLUTIONS
గోడలపై ఉప్పు లేదు,
మెరుపులో మాత్రం
తగ్గేది లేదు
బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్
ఆంటి-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ
ANTI-EFFLORESCENCE PUTTY
1 సంవత్సరం
వారంటీ*
40 kg
ఉప్పు
మరకల నివారణ
ఆంటి ఎఫ్లోరెసెన్స్
నీటి నిరోధకత
అత్యధిక తెల్లదనం
*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి

## ఉత్పత్తి గురించి

# బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్ ఆంటి-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ

అత్యాధునిక వైట్ సిమెంట్ ఆధారిత పుట్టీ అయిన ఈ ఉత్పత్తి, గోడలపై తరచుగా కనిపించే  దీర్ఘకాలం ఉండే ఎఫ్లోరెసెన్స్ (ఉప్పు మరకలు) సమస్యను సమర్థంగా ఎదుర్కొంటుంది.

ఇంటి గోడలపై సాధారణంగా కనిపించే ఎఫ్లోరెసెన్స్ అనేది, గోడల్లోని తేమ గాలికి గురై ఆవిరైపోవడంతో ఏర్పడే తెల్లటి పొడి మరకలు.

అత్యుత్తమ పనితీరు కలిగిన యాడిటివ్స్ మరియు జర్మన్ టెక్నాలజీ ఆధారిత యాక్టివ్ సిలికాన్ పాలిమర్స్‌తో రూపొందించిన సాల్ట్ బ్లాక్, ఉప్పు మరకల వ్యాప్తిని అడ్డుకుని, తేమను నిల్వ ఉంచి, గోడల ఉపరితలాన్ని దెబ్బతినకుండా కాపాడుతుంది. దీంతో గోడలకు దీర్ఘకాలిక బలం మరియు మెరుగైన తెల్లదనం లభిస్తుంది.




*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి

# ఆవిష్కరణ ఆగదు, ఎప్పుడూ ఆగదు !


ఒక ఉత్పత్తి రంగం అలాగే నిలిచిపోతే,  బిర్లా వైట్ మాత్రం ఎప్పుడూ ముందే ఆలోచిస్తుంది. అందుకే మేము ఇంకాస్త ఎక్కువగా కష్టపడి, రీసెర్చ్ చేసి, డిజైన్ చేసి, భారతీయ ఇళ్లలో గోడలకు ఎక్కువగా వచ్చే సమస్య అయిన ఎఫ్లోరెసెన్స్‌కి ఒక సొల్యూషన్ తీసుకొచ్చాం.

ఆవిష్కరణనే మా బలం, ఇళ్లను మరింత ఆరోగ్యంగా, సేఫ్‌గా ఉంచాలనే లక్ష్యంతో సాల్ట్ బ్లాక్ ఆంటి-ఎఫ్లోరెసెన్స్ పుట్టీని మార్కెట్‌కి తీసుకొచ్చాం.

ఇది కేవలం ఒక ఉత్పత్తి కాదు—కస్టమర్లు, కాంట్రాక్టర్లు, పెయింటర్లు అందరికీ నిజంగా అవసరమైన సమస్యకి ఒక సింపుల్, స్మార్ట్ సొల్యూషన్. గోడలు ఎక్కువ కాలం బలంగా ఉండేలా చేస్తూ, ఇళ్ల లైఫ్ కూడా పెంచుతుంది. ఇలా ఇండస్ట్రీకి ఒక కొత్త స్టాండర్డ్‌ని సెట్ చేస్తోంది.

---

## సాల్ట్ బ్లాక్ ఆంటి-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ ఇలా రూపొందించబడింది



ఉప్పు గోడల్లోకి వ్యాపించకుండా సమర్థంగా అడ్డుకుంటుంది



తేమ వల్ల గోడలకు వచ్చే డ్యామేజ్‌ను నివారిస్తుంది



దీర్ఘకాలం నిలిచే, మెరుగైన తెల్లదనాన్ని అందిస్తుంది




1 సంవత్సరం వారంటీతో వస్తుంది

# బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్ లాంటిది మరొకటి లేదు
# బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్

### ఆంటి-ఎఫ్లోరెసెన్స్ రక్షణ

ప్రత్యేక ఫార్ములేషన్‌తో ఉప్పు మరకలను అడ్డుకుంటుంది, తేమ తగ్గకుండా నియంత్రిస్తుంది, గోడలపై తెల్లటి మరకలు, స్టేయిన్, పెయింట్ ఊడిపోవడం వంటి సమస్యలను నివారిస్తుంది. ఈ ఆల్ రౌండ్ రక్షణ వల్ల గోడలు ఎక్కువ కాలం బలంగా, శుభ్రంగా ఉంటాయి.

### అధిక నీటి నిరోధకత

జర్మనీ టెక్నాలజీ ఆధారిత యాక్టివ్ సిలికాన్ పాలిమర్స్ కలిపారు. ఇవి గోడలపై ఒక రక్షణ పొరను ఏర్పరుస్తాయి. ఈ పొర తేమ బయటకు పోకుండా అడ్డుకుని, గోడలపై తెల్లటి పొడి పొర ఏర్పడకుండా చేస్తుంది. అలాగే సీపేజి మరియు బయట వాతావరణ ప్రభావాల నుండి కూడా గోడలను కాపాడుతుంది.

### అత్యధిక తెలుపుదనం

ప్రకాశవంతమైన మరియు తెల్లని గోడల కోసం, సాల్ట్ బ్లాక్ ప్రత్యేక గోడ రక్షణను అధిక పనితీరు కలిగిన పుట్టీ పొరతో కలిపి, దీర్ఘకాలిక బలం మరియు మెరుగైన ఫినిష్ అందిస్తుంది. ఇది మీ గోడలను మరింత ప్రకాశవంతంగా మరియు మీ ఇంటిని మరింత అందంగా ఉంచేందుకు అవసరమైన అన్ని లక్షణాలను కలిగి ఉంది.

### 1 సంవత్సరం వారంటీ

1 YEAR WARRANTY*

ఇండస్ట్రీలో ఎఫ్లోరెసెన్స్ వారంటీతో వచ్చే ఏకైక పుట్టీ — సాల్ట్ బ్లాక్. ఇది మీ గోడలను 1 సంవత్సరం పాటు నమ్మకమైన రక్షణతో కాపాడుతూ, ఎప్పుడూ ఫ్రెష్ గా, కొత్తదానిలా ఉంచుతుంది.

## ఇతర ముఖ్యమైన ప్రయోజనాలు

- పెయింట్ బాగా పట్టేలా సహాయపడుతుంది
- వేగంగా, సులభంగా అప్లై చేయవచ్చు
- అగ్ని పట్టదు, వాతావరణ ప్రభావాలను తట్టుకుంటుంది
- మృదువైన, మెరిసే ఫినిష్ ఇస్తుంది
- చీలికలు రాకుండా కాపాడుతుంది
- వాసనలేని, పర్యావరణానికి మేలు చేసే ఉత్పత్తి
- గోడలకు బలమైన బేస్ అందిస్తుంది
- క్యూరింగ్ అవసరం లేదు
- స్ప్రే మెషీన్‌తో కూడా ఉపయోగించవచ్చు

# సాంకేతిక వివరాలు

| స.సం | సాంకేతిక పరామితులు | వివరాలు |
|---|---|---|
| 1. | *కవరేజ్: 2 కోట్స్ (SQFT/KG) | 17 - 20 |
| 2. | పాట్ లైఫ్ (గంటలు) | సుమారు 3–3.5 గంటలు |
| 3. | 28 రోజుల తర్వాత టెన్సైల్ స్ట్రెంగ్త్ ($N/mm^2$) | ≥1.0 |
| 4. | 28 రోజుల తర్వాత వాటర్ కాపిల్లరీ అబ్జార్ప్షన్ (ml), 30 నిమిషాలు | ≤0.05 |
| 5. | బల్క్ డెన్సిటీ ($g/cm^3$) | 0.9 to 1.0 |
| 6. | మిక్సింగ్ రేషియో (ప్రతి కిలోకు) | 360-380ml |
| 7. | కంప్రెసివ్ స్ట్రెంగ్త్ | ≥ 5.5 $N/mm^2$ |
| 8. | ఫైర్ క్లాసిఫికేషన్ | అగ్ని పట్టని స్వభావం |
| 9. | నిల్వ కాలం | పొడి మరియు రక్షిత ప్రదేశంలో తయారీ తేదీ నుంచి 12 నెలలు |

*అసలు కవరేజ్ గోడల ఉపరితల స్థితి (టెక్స్చర్, రఫ్‌నెస్, పోరాసిటీ), అప్లికేషన్ విధానం (పెయింటర్ నైపుణ్యం & ఉపయోగించే పద్ధతి), అలాగే బయటి పరిస్థితులు (ఉష్ణోగ్రత, గాలి వేగం మొదలైనవి) ఆధారంగా మారవచ్చు.

# నిపుణుల విశ్వాసాన్ని గెలుచుకున్నది.

**ప్రత్యేక పెయింటర్ ఆఫర్:**

**ప్రతి 40కేజీ ప్యాక్ కొనుగోలుపై**

## ₹180 క్యాష్ + ₹20 లాయల్టీ బోనస్!



## వారంటీతో కూడిన పుట్టీ

1. **ఇండస్ట్రీలో తొలి ప్రత్యేకత:** వారంటీ అందించే **ఏకైక** పుట్టీ.
2. **అసమానమైన నమ్మకం:** ప్రత్యేక 1 సంవత్సరం ఎఫ్లోరెసెన్స్ వారంటీతో అందుబాటులో ఉంది.

## పూర్తిగా ఆటోమేటెడ్ డబుల్-లేయర్ సీల్ ప్యాకేజింగ్

అత్యుత్తమ నాణ్యత కోసం రూపొందించిన సాల్ట్‌బ్లాక్, పూర్తిగా ఆటోమేటెడ్ డబుల్-లేయర్ సీల్డ్ ప్యాకింగ్‌లో వస్తుంది. ఇది బయటి కలుషితాల నుంచి ఉత్పత్తిని రక్షించి, ప్రీమియం నాణ్యతను అలాగే నిలుపుతుంది.

# ఇది ఎందుకు ముఖ్యము?

**Dust-Free** – ప్రతి సారి స్వచ్ఛమైన, కలుషితం కాని పుట్టీని అందిస్తుంది.

**Moisture-Free** – గడ్డలు ఏర్పడకుండా చేసి, సరైన కన్సిస్టెన్సీని కాపాడుతుంది.

**Zero Material Spillage** – నిల్వ మరియు హ్యాండ్లింగ్ సమయంలో మెటీరియల్ వృథా కాకుండా చూస్తుంది.

**12 Months Shelf Life** – ఎక్కువకాలం నాణ్యత తగ్గకుండా ఉపయోగించుకునేలా ఉంటుంది.



# వివిధ ప్రాంతాలు / ఉపరితలాలపై అప్లికేషన్ గైడ్

బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీని
ఈ క్రింది ఉపరితలాలపై ఉపయోగించవచ్చు

- ఇంటీరియర్ గోడలు
- బేస్‌మెంట్ ప్రాంతాలు & సీలింగ్స్
- ఎక్స్‌టీరియర్ గోడలు
- రీపెయింటింగ్ / పాత సిమెంటు ఉపరితలాలు

# సాధారణ అప్లికేషన్ విధానం

**ఉపరితల సిద్ధం**
మొదటి దశగా, ఉపరితలం బలంగా, శుభ్రంగా మరియు దుమ్ము లేకుండా ఉందో చూసుకోండి. అప్లికేషన్ చేసే ప్రాంతంలో లేదా దాని సమీపంలో ఫంగస్ మచ్చలు లేదా సాల్ట్ డిపాజిట్స్ లేకుండా నిర్ధారించుకోండి.

**ప్రీ వెట్టింగ్**
ఉపరితలాన్ని బాగా తడిపి ఉంచండి. ఉత్పత్తి సరిగా పనిచేయాలంటే, అప్లికేషన్ మొత్తం సమయంలో గోడ తేమగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం.

**మిక్సింగ్**
1 కిలో పుట్టీకి 360-380 మి.లీ శుభ్రమైన నీటిని కలపండి. మృదువుగా, క్రీమ్‌లా ఉండే పేస్ట్ రావడానికి మెకానికల్ స్టిరర్ ఉపయోగించడం మంచిది.

**అప్లికేషన్**
మొదటి కోటును సమానంగా అప్లై చేయండి. అది ఆరిన తర్వాత, మృదువుగా సర్ది రెండో కోటును వేయండి. గమనిక: రెండు కోట్లు కలిపిన తర్వాత మొత్తం మందం సుమారు 1.5 మి.మీ లోపే ఉండేలా చూసుకోవాలి.

**ఆరబెట్టడం**
ప్రైమర్ మరియు టాప్‌కోట్ పెయింట్ వేయడానికి ముందు, ఉపరితలం పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి.

# సబ్‌స్ట్రేట్ సిద్ధం

### కొత్తగా ప్లాస్టర్ చేసిన ఉపరితలం/సబ్‌స్ట్రేట్

కొత్త ప్లాస్టర్‌పై సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ అప్లై చేయడానికి ముందు కనీసం 28 రోజులు క్యూరింగ్ చేయాలి. ఉపరితలం బలంగా ఉందని నిర్ధారించుకోండి. ఉపరితలంపై దుమ్ము, ధూళి, ఇసుక కణాలు లేదా ఫంగస్ ఉంటే, నీరు మరియు వైర్ బ్రష్ / పుట్టీ బ్లేడ్ ఉపయోగించి బాగా శుభ్రం చేసి పూర్తిగా తొలగించాలి.

### పాత పెయింట్ చేసిన ఉపరితలం/సబ్‌స్ట్రేట్

- ఊడిపోతున్న లేదా చిప్పలుగా మారిన పెయింట్, దుమ్ము, మట్టి మరియు చెత్తను స్క్రాపర్, వైర్ బ్రష్ లేదా సరైన సాండ్‌పేపర్‌తో పూర్తిగా తొలగించండి. గ్లోసీ లేదా నీరు చొరబడని ఉపరితలాలపై, సాండ్‌పేపర్‌తో రఫ్ ఫినిష్ ఇవ్వండి.
- ఫంగస్ ఉంటే, నీరు మరియు వైర్ బ్రష్ / ఎమరీ పేపర్ / పుట్టీ బ్లేడ్‌తో పూర్తిగా శుభ్రం చేయండి.
- శుభ్రం చేసిన తర్వాత గోడల్లో ఉన్న చీలికలను బిర్లా వైట్ CRACKEND క్రాక్ ఫిల్లర్‌తో పూరించండి.
- సిమెంట్ ఉపరితలం బలహీనంగా ఉంటే, ఆ భాగాన్ని తీసేసి బిర్లా వైట్ LEVELPLAST ఉపయోగించి మరమ్మతు చేయాలి.

### ఎఫ్లోరెసెన్స్ ఉన్న ఉపరితలం/సబ్‌స్ట్రేట్ (పాత & కొత్త నిర్మాణం)

- ఎఫ్లోరెసెన్స్ శుభ్రపరిచే ముందు, ఊడిపోతున్న లేదా చిప్పలుగా మారిన పెయింట్, దుమ్ము, మట్టి మరియు చెత్తను స్క్రాపర్, వైర్ బ్రష్ లేదా సరైన సాండ్/ఎమరీ పేపర్‌తో తొలగించండి.
- ఉప్పు పేరుకుపోయిన మచ్చలను తొలగించడానికి, తేలికపాటి ఆమ్ల ద్రావణం (1 భాగ హైడ్రోక్లోరిక్ యాసిడ్ + 10 భాగ నీరు) లేదా ఎఫ్లోరెసెన్స్ రిమూవర్ ఉపయోగించి శుభ్రం చేయండి. దీనిని బ్రష్‌తో మృదువుగా ప్రభావిత ప్రాంతంపై అప్లై చేయండి.
- ఎఫ్లోరెసెన్స్ తొలగించిన తర్వాత, ఆమ్ల అవశేషాలు పూర్తిగా పోయేలా శుభ్రమైన నీటితో బాగా కడగండి.
- శుభ్రం చేసిన తర్వాత, గోడల్లో ఉన్న 5–7 మి.మీ వరకు ఉన్న చీలికలను బిర్లా వైట్ క్రాకెండ్ క్రాక్ ఫిల్లర్‌తో పూరించండి.
- సిమెంట్ ఉపరితలం బలహీనంగా ఉంటే, ఆ భాగాన్ని తొలగించి బిర్లా వైట్ లెవెల్ లాస్ట్ ఉపయోగించి మరమ్మతు చేయాలి.

*గమనిక: సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ అప్లై చేయడానికి ముందు, సైట్‌లో ఉన్న తేమ, లీకేజ్, డ్యాంప్‌నెస్, సీపేజ్ లేదా నీరు చొరబడే సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి. ఉత్తమ ఉపరితల పరిస్థితి కోసం, ఈ సమస్యలను సరిచేయడానికి బిర్లా వైట్ సీప్ గార్డ్ వాటర్‌ప్రూఫింగ్ ఉపయోగించడం సిఫార్సు చేయబడింది.*

## సబ్‌స్ట్రేట్‌ను ముందుగా తడపడం

**సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ అప్లై చేయడానికి ముందు ఉపరితలాన్ని తడపడం వల్ల మెరుగైన మృదుత్వం, పనితీరు, కవరేజ్ మరియు గోడతో బలమైన బాండ్ ఏర్పడుతుంది. తడపడం కోసం బ్రష్ ఉపయోగించవచ్చు, హోస్ పైప్ స్ప్రే చేయవచ్చు లేదా మగ్/కేన్‌తో నీటిని సమానంగా చల్లవచ్చు.**

## సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ మిక్సింగ్ విధానం

**1** 1 కిలో సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీకి 36–38% శుభ్రమైన నీరు (360–380 మి.లీ) నెమ్మదిగా కలిపి పేస్ట్ తయారు చేయండి. పుట్టీని నేరుగా నీటిలో వేయకండి.

**2** క్రీమీ మృదువైన కన్‌సిస్టెన్సీ రావడానికి 3–5 నిమిషాలు మెకానికల్ స్టిరర్‌తో బాగా కలపడం మంచిది.

**3** బాగా కలిపిన తర్వాత పేస్ట్‌ను 5 నిమిషాలు అలాగే ఉంచండి. ఉత్తమ ఫలితాల కోసం ఈ విధంగా చేయాలి. తయారైన పేస్ట్‌ను 3 నుంచి 3.5 గంటల్లోపు ఉపయోగించాలి.

# సబ్‌స్ట్రేట్/ఉపరితలంపై అప్లికేషన్ విధానం

1. బాగా కలిపిన తర్వాత, ముందుగా తడిపిన గోడ/ఉపరితలంపై పుట్టీ బ్లేడ్‌తో సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ మొదటి కోటును సమానంగా అప్లై చేయండి. అప్లై చేసే సమయంలో ఉపరితల ఉష్ణోగ్రత 40°C కంటే ఎక్కువగా ఉండకూడదు.

2. మొదటి కోటు ఆరిన తర్వాత, తడి స్పాంజ్ లేదా పుట్టీ బ్లేడ్‌తో ఉపరితలాన్ని మృదువుగా రుద్ది, సడలిన కణాలను తొలగించండి.

3. తర్వాత కనీసం 3–4 గంటలు ఆరనివ్వండి. ఆపై రెండో కోటు సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ అప్లై చేయండి.

4. ఉపరితలం పూర్తిగా ఆరడానికి 24 గంటలు లేదా వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఎక్కువ సమయం ఇవ్వండి. ఆ తర్వాత మాత్రమే ప్రైమర్ మరియు టాప్‌కోట్ పెయింట్/డిస్టెంపర్ వేయాలి.

5. ఫైనల్ కోటు పుట్టీని గట్టిగా రఫ్ ఎమరీ పేపర్‌తో రుద్దడం సిఫార్సు చేయబడదు, ఎందుకంటే ఇది సాల్ట్ బ్లాక్ పుట్టీ యొక్క ఎఫ్లోరెసెన్స్ నిరోధక లక్షణాలను దెబ్బతీయవచ్చు. అసమానతలు తొలగించాల్సి వస్తే, కనీసం 500 గ్రిట్ వంటి చాలా ఫైన్ ఎమరీ పేపర్‌తో మాత్రమే సర్దాలి.

6. రెండు కోట్లు కలిపిన మొత్తం మందం గరిష్టంగా 1.5 మి.మీ లోపే ఉండాలి.

*గమనిక: సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీ పూర్తి అప్లికేషన్ తర్వాత, బయటి కారణాల వల్ల గోడలో ఏవైనా లీకేజీలు ఉండకూడదు.*

# చేయాల్సినవి / చేయకూడనివి

## చేయాల్సినవి

- అప్లికేషన్‌కు ముందు ఉపరితలం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి; సడలిపోయిన పదార్థాన్ని పూర్తిగా తొలగించాలి.
- అప్లికేషన్‌కు ముందు ఎప్పుడూ ఉపరితలాన్ని తడపాలి.
- సమానమైన మిశ్రమం రావడానికి బాగా కలపాలి.
- తయారైన మిశ్రమాన్ని 3–3.5 గంటల్లోపు ఉపయోగించాలి.
- ఆసిడ్ వాటర్ తయారు చేసేప్పుడు ఎప్పుడూ ముందుగా నీటిలో ఆసిడ్ ని కలపాలి, తిరగబెట్టి కాదు.
- అప్లికేషన్ సమయంలో భద్రత కోసం గాగుల్స్ ధరించాలి. కళ్లలో పడితే వెంటనే ఎక్కువ నీటితో కడిగి వైద్య సలహా తీసుకోవాలి.
- సాండింగ్ మరియు ఉపరితల సిద్ధం సమయంలో దుమ్ము పీల్చకుండా నోస్ మాస్క్ ధరించడం సిఫార్సు చేయబడుతుంది.
- చర్మంపై ఇరిటేషన్ వచ్చినా లేదా కొనసాగినా వెంటనే ఎక్కువ నీటితో కడగాలి. అవసరమైతే వెంటనే వైద్య సహాయం పొందాలి.
- ఫైనల్ కోటు తర్వాత 30 రోజుల్లోపు ప్రైమర్ మరియు టాప్‌కోట్ పెయింట్/డిస్టెంపర్ తప్పనిసరిగా వేయాలి.
- చల్లని మరియు పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.

## చేయకూడనివి

- సూచించిన పరిమాణం కంటే ఎక్కువ నీరు కలపకండి.
- తడిగా ఉన్న, లీకేజ్ ఉన్న లేదా తేమ ప్రభావిత ఉపరితలాలపై అప్లై చేయకండి.
- ఉపరితల తేమ 12% కంటే ఎక్కువగా ఉన్నప్పుడు అప్లై చేయకండి.
- ఫైనల్ కోటును రఫ్ ఎమరీ పేపర్‌తో గట్టిగా రుద్దకండి.
- సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీని తినకండి. పొరపాటున మింగితే వెంటనే వైద్య సహాయం పొందండి.
- బిర్లా వైట్ సాల్ట్ బ్లాక్ యాంటీ-ఎఫ్లోరెసెన్స్ పుట్టీని పిల్లల చేతికి అందకుండా ఉంచండి.

# SALT BLOCK
## ANTI-EFFLORESCENCE PUTTY

**మరింత తెలుసుకోవడానికి దయచేసి**
**కోడ్‌ను స్కాన్ చేయండి**


**బిర్లా వైట్ – అ యూనిట్ ఆఫ్ అల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్**

9వ అంతస్తు, బిర్లా సెంచురియన్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లీ, ముంబై–400030
టెలిఫోన్ బోర్డు నంబర్లు: 022-68540444 / 50365111

వెబ్‌సైట్: www.birlawhite.com | టోల్ ఫ్రీ నంబర్: 1800 11 1717
www.facebook.com/BirlaWhiteCement | X.com/BirlaWhite
bw-consumercare@adityabirla.com